విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జగనన్నకు చెబుదాంకు 311 అర్జీలు

విశాలాంధ్ర-ఏలూరు: జగనన్నకు చెబుదాం స్పందనలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మంది రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.

ప్రసన్న వెంకటేష్ తో పాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఇన్ చార్జి ఏలూరు ఆర్డిఓ సూర్యనారాయణరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, హాజరై ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 311 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బాణసంచా ఉంటే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: దీపావళి పండుగ పురస్కరించుకుని ప్రభుత్వం వద్ద నుండి లైసెన్స్ లేకుండా అక్రమ బాణసంచా నిలవ కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి డి. మేరీ ప్రశాంతి హెచ్చరించారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమా

నికి వచ్చిన సుమారు 45 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ బాణసంచా విక్రయానికి, తయారీకి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. అక్రమ బాణసంచా సమాచారాన్ని డయల్ 100,112 కు 8332959175కు ఫోన్ చేసిన లేదా 9550351100కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని కోరారు.

భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని, 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సోమవారం ప్రాధాన్యతా భవనాల నిర్మాణ ప్రగతి,నాడు-నేడు, గృహనిర్మాణం, జల్ జీవన్ మిషన్, గ్రామీణ ఉపాధి హామీ

పథకం, తదితర కార్యక్రమాల అమలును సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాధాన్యతా భవనాల నిర్మాణ లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలు, ఆర్బికే, వెల్ నెస్ కేంద్రాల భవనాలను 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ప్రాధాన్యతా భవనాలలో చాలా భవన నిర్మాణాలలో ఫినిషింగ్ పనులు తప్ప మిగిలిన పనులు పూర్తి అయ్యాయని, అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారావు, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈలు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, డ్వామా పీడీ రాము, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన రూ. 16 కోట్ల ఉపాధి పనులపై సామాజిక సర్వేను గ్రామాలవారీగా నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ ఆశీర్వాదం తెలిపారు. దీనిపై మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా

చేసిన ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించి గ్రామసభలు ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తారు. నవంబర్ 12 వరకు ఈ సభలు జరుగుతాయి. రాష్ట్ర రీసోర్స్‌పర్సన్ గోవింద్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. గ్రామాలలో తనిఖీల అనంతరం మండల సభ ద్వారా వివరాలను వెల్లడిస్తారు. సమీక్షలో ఎపిఓ వరలక్ష్మి, సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర- ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్షపై వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉంగుటూరు గ్రామపంచాయతీ కార్యదర్శి కె.వి గిరిధర్ పేర్కొన్నారు. ఉంగుటూరు గ్రామంలో

మంగళవారం జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై స్థానిక పంచాయతీ కమ్యూనిటీ హాలులో గ్రామ వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. వాలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రతి ఇంటికి వెళ్లి అందరికీ తెలియజేయాలన్నారు. శిబిరానికి అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమం అయ్యేవరకు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసింహరాజు, రామరాజులను ఆహ్వానించిన సీఈవో దంతులూరి వేణు

విశాలాంధ్ర-ఉండి: నవంబర్ 2, 3 ,4 తేదీలలో పెదమిరం రాధాకృష్ణ కన్వర్షన్ హాల్లో జరగనున్న ఆక్వా ఎక్స్ఇండియా ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావలసినదిగా డిసిసిబి చైర్మన్ ఉండి నియోజకవర్గ వైకాపా

ఇన్‌చార్జి పివిఎల్ నరసింహారాజును వైకాపా సీనియర్ నాయకుడు గోకరాజు రామరాజు లను ఆక్వా ఎక్స్ ఇండియా కంపెనీ సీఈవో దంతులూరి వేణు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన వారిని స్వయంగా కలుసుకుని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ రాజు, రామరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులంతా ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాస్త్రవేత్తలు సూచించే సూచనలను పాటిస్తూ ఆక్వా రంగంలో మంచి ఉత్పత్తులను సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరాజు, హరి వర్మ, వంశీకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: రాష్ట్రంలో కరువు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంత రావు డిమాండ్ చేశారు. ఏపిగుంట గ్రామ సచివాలయంలో స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి డిజిటల్ అసిస్టెంట్ వి. వీరబాబుకు సోమవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరువు నివారణకు వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలకు నెలకు 10 వేల రూపాయలు కరువు పెన్షన్‌తో పాటు నెల నెలా 35 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి పి కె హెచ్ చిన్న నారాయణ రాజు, సాగిరాజు కృష్ణంరాజు, బచ్చుల కళ్యాణ్, కొత్తా మునమ్మ, టి. అన్నపూర్ణ, కురిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వలన ఏర్పడిన కరువు దృష్ట్యా ఉపాధి పనులు ప్రారంభించాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పరిమిపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పండించే పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు

వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రైతులను, రైతు కూలీలను, వలసలు వెళ్ళిపోతున్న కూలీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వలసలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో వర్షాలు తక్కువగా ఉండటం వలన, రైతు పండించే పంట నీరు లేక ఎండిపోతున్నదని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో కరువు మండలాలను గుర్తించి పంట నష్టపరిహారం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం మండల అధ్యక్షులు తాడిగడప ఆంజనేయరాజు, సిపిఐ పట్టణ అధ్యక్షులు ఎస్.కె బాజీ,నక్క లక్ష్మణరావు, ముఠా కార్మికులు వెలగల రామారావు, మట్ట రామకృష్ణ, ప్రత్తిపాటి గంగరాజు, ఎస్. గిరి, వెలగా నాని,రాంబాబు, గోపాలం, ముప్పిడి ఏసు, బొబ్బర నవీన్, పులపాకుల రాంబాబు, కొడెల్లి కాటయ్య,చిల్లా కృష్ణమూర్తి,అయినపర్తి మహేష్, బొబ్బర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : వ్యవసాయ కూలీలు, పేదల కుటుంబాలకు నెలకు రూ.10వేల కరువు పెన్షన్ తో పాటు నెలనెలా 35 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బోయ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చింతలపూడి మండలం గనిజర్ల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బోయ పుల్లయ్య

మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనావృష్టి కారణంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా కరువులు చాయలు ఏర్పడ్డాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కరువు పరిస్థితులను అంచనా వేసి కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. .

కార్పొరేట్ శక్తులకు మోదీ ఊడిగం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కళ్యాణ మండపంలో సీపీఐ మండల సమితి జనరల్ బాడీ సమావేశం సీనియర్ నాయకులు ఉయుకే చంద్రం, తెల్లం వీరమ్మ అధ్యక్షతన జరిగింది. సీపీఐ పతాకాన్ని కృష్ణ చైతన్య ఆవిష్కరించి మాట్లాడుతూ పాలకులు ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో మత విద్వేషాన్ని రగిలిస్తూ లౌకికతత్వానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా మోడీ తాను అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిస్తానని నమ్మబలికి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారాలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కుల సాధ నకై ప్రతి ఒక్కరు సహక రించాలని, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉద్యమ స్ఫూర్తిని నింపుకొని హక్కుల సాధన కోసం నాయకులు, కార్యకర్తలు

పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఐ మండల కార్యదర్శి సోదెం వెంకటేశ్వరరావు సేవలను గుర్తు చేసుకుంటూ విప్లవ జోహార్లర్పించి కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, జంగారెడ్డిగూడెం, వేలేరుపాడు, కామవరపుకోట, కొయ్యలగూడెం, జీలుగుమిల్లి సిపిఐ మండల కార్యదర్శులు జేవీ రమణ రాజు, బాడిస రాము, టీవీఎస్ రాజు, జమ్మి శ్రీనివాసరావు, కొప్పుల నాగరాజు, జిల్లా సమితి సభ్యులు పి బాలకృష్ణ, పి ప్రసాద్, ఏపి జిఎస్ జిల్లా నాయకులు బంధం అర్జున్, వేలేరుపాడు వీకేఎంయు మండల కార్యదర్శి మడివి కామయ్య, కొమరం గౌతమి, గుండి నాగరత్నం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ మూడవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -భీమవరం: తక్షణమే ఇంజనీరింగ్ మూడవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ సుందర్, టి.అప్పల స్వామి డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్

పి.ప్రశాంతికి ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీహెచ్ సుందర్, టి. అప్పలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ మూడవ విడత కౌన్సెలింగ్ కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారన్నారు. గడిచిన రెండు విడతల కౌన్సిలింగ్‌లో దాదాపు 60 శాతం సీట్లు భర్తీ అయ్యాయని, మిగిలిన 40 శాతం సీట్లు అమ్ముకోవడానికి కళాశాలలు పన్నాగం పన్నుతున్నాయని దీని వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని వారు ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఆర్.మనిదీప్ , ఎం.బన్ని తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో జగనన్నకు చెబుదాం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో చొరవచూపిన వారిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి

సమావేశ మందిరంలో స్పందనలో పరిష్కరింపబడిన 16 మంది దివ్యాంగుల అర్జీలకు గాను ఉపకరణాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణితో కలిసి దివ్యాంగులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో అత్యంత శ్రద్ధ చూపిన వారిని అభినందించడంతోపాటు సంబంధిత అర్జీదారులకు ఆయా పరిష్కార పత్రాలను అందించనున్నట్టు తెలిపారు.ఈ సంద ర్భంగా దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో భాగంగా ల్యాప్ టాప్‌లు నలుగురికి, ట్రై సైకిళ్లు 5 గురికి, టచ్ ఫోన్ ఒకరికి, వీల్ చైర్స్ ముగ్గురికి, హియరింగ్ మిషన్లు ఇద్దరికి, ఊతకర్ర ఒకరికి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అర్జీల విషయంలో ప్రత్యేక చొరవతీసుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమశాఖ ఉప సంచాలకులు జిసిహెచ్ ప్రభాకర్ , జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సి.డబ్ల్యు.సి. గోడౌన్ జట్టు కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

డిప్యూటీ సిఎం కొట్టు ఆదేశం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: సి.డబ్ల్యు.సి. గోడౌన్ జట్టు కార్మికులకు గత ఆరు నెలలుగా రావాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించేటట్లు చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సంస్థ ప్రాంతీయ మేనేజర్‌ను ఆదేశించారు. సి.డబ్ల్యు.సి. గోడౌన్ కార్మికుల పెండింగ్ బిల్లుల సమస్యను

ఏఐటీయూసీ ఏరియా కమిటీ నాయకత్వం సోమవారం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన స్పందించారు. గత ఆరునెలలుగా గోడౌన్ లలో పనులను కొనసాగిస్తున్నప్పటికీ కార్మికులు చేసిన పనికి కాంట్రాక్టరు బిల్లులు చెల్లించలేదని, పని పోతుందనే ఉద్దేశ్యంతో కార్మికులు ఓపిక పడుతున్నారని తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా ఫలితం లేకపోయిందని, కార్మికులు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్ , ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు , ఉప ముఖ్యమంత్రి కి వివరించారు.దానిపై ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెంటనే స్పందించారు. హైదరాబాద్ లో ఉన్న సంస్థ ప్రాంతీయ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు. పనిచేసిన కార్మికులకు నెలల తరబడి బిల్లులు చెల్లించకపోతే వారు ఎలా బతకాలని ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వెంటనే బకాయిలను చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలన ఆదేశించారు ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో గోడౌన్ జట్టు యూనియన్ నాయకులు గోకా నాగరాజు, పెనుబోతుల చంద్రరావు, తాడేపల్లి వెంకటేష్, యాలం సర్వన్న, గాది శ్రీనివాస్, మీసాల సురేష్, కుంచే ఏడు కొండలు, చిర్ల వెంకటరెడ్డి, చల్లా అశోక్, గాది అంజిబాబు , నౌడు కృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు కపర్థి శతజయంతి సభ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: కార్మికోద్యమ నిర్మాత, ఆదర్శ కమ్యూనిస్టు, అమరజీవి ఎంవిఎన్ కపర్థి శతజయంతి సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అధ్యక్షుడు డి.సోమసుందర్, కార్యదర్శి ఓసూరి వీర్రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. లక్ష్మీ నారాయణ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం గం.10లకు సుబ్బారావు పేట డి.ఎస్.చెరువు వద్దనున్న బుద్దాల కన్వెన్షన్ హాలులో జరిగే సభకు ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక , కళా పరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు అధ్యక్షత వహిస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , స్థానిక శాసన సభ్యులు కొట్టు సత్యనారాయణ, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధ రాజు ముఖ్య అతిధులుగా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఓబులేసు , దారిదీపం పత్రికా సంపాదకుడు , మార్క్సిస్టు మేధావి డివివిఎస్ వర్మ ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారని ఆ ప్రకటనలో వివరించారు. నాలుగు దశాబ్దాల పాటు తాడేపల్లిగూడెం ప్రజాజీవితంలో కీలక భూమిక పోషించిన అమరజీవి కపర్థీ తన జీవితాంతం కష్టజీవుల కోసం, కార్మికవర్గ శ్రేయస్సు కోసం పోరాడారని తెలిపారు. కపర్థీ శతజయంతి కార్యక్రమాల్లో భాగంగా తాడేపల్లిగూడెంలో ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

సుద్ద అక్రమ తవ్వకాలు, అమ్మకాలపై చర్యలు

సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

విశాలాంధ్ర - లింగపాలెం : అక్రమంగా సుద్దను తరలించే వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన విశాలాంధ్ర కథనంపై నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ స్పందించారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన విశాలాంధ్రకు తెలిపారు. ప్రతీరోజు సుద్దను అక్రమంగా తవ్వేస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకోవటంతోపాటు తవ్వకాలు చేస్తున్న మాఫియా గ్యాంగ్ పర్యావరణానికి ముప్పు కలిగించటంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. దీనిపై సబ్ కలెక్టర్ స్పందించటంతో అక్రమ సుద్ద తవ్వకాలు, అమ్మకాలను ఆపేస్తారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో పలు అక్రమాలపై సబ్ కలెక్టర్ పలు చర్యలు తీసుకోవటంతో ఈయనపై ప్రజల్లో నమ్మకం ఉంది. గతంలో భోగోలు, కలరాయనగూడెం సరిహద్దులో ఉన్న గట్టును తవ్వేస్తుంటే ఆయన స్పందించి తవ్వకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని గట్టును కాపాడారు. లింగపాలెం మండలంలోని ఒక గ్రామ రెవెన్యూ అధికారి అక్రమా లకు పాల్పడటంపై దర్యాప్తు చేసి ఈ విఆర్వోని సస్పెండ్ చేశారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటంలోనూ, స్వయంగా సబ్ కలెక్టర్‌ను కలిసి చెప్పుకున్న సమస్యలను పరిష్కరించటంలో ఈయన చూపిస్తున్న శ్రద్ధ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఈ విశ్వాసం సుద్ద అక్రమ వ్యాపారాలను కూడా నిలిపివేస్తారనే నమ్మకంతో ప్రజలు ఉన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గేదెల కమల కుమారి, భర్త : అంబేద్కర్, డోర్ నెం.2-86రు, కోలనపల్లి గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, అనునేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను ఒరిజినల్ పాస్‌పోర్టు (నెం.R8514399 గలది) కలిగి ఉన్నాను. ది.19.10.2023 తేదీన సదరు పాస్‌పోర్టును ఒక కవరులో పెట్టుకుని వీసా పని నిమిత్తం నర్సాపురం నుండి రుస్తుంబాదకు వెళ్తుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పెట్టిన కవరు జారివడిపోయినది. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు. సెల్ : 94927 44425

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికార్లను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో

ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలసి జిల్లా కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మండల స్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత బాధ్యతతో నిర్వహించినట్లయితే జిల్లా స్పందన కార్యక్రమంకు ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉండదని మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సోమవారం స్పందన ద్వారా 286 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి పేదవాడికి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం శ్రీరామరక్ష అని, పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. సోమవారం గణపవరం మండలం

కోమర్రు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ కేశవరపు శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందవచ్చునన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కంటి పరీక్షలు దీర్ఘ కాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించు విధానాన్ని తనిఖీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కె. ప్రియాంక, షేక్ రషీద్, చైతన్య కిరణ్, గ్రామ కార్యదర్శి ఆర్డి రామారావు, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డీ సీతామాలక్ష్మి, ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, తహశీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంఈఓ పుచ్చల శేషు, వడ్డీ ఉమామహేశ్వరరావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఎట్టకేలకు పశువుల ఆసుపత్రి ప్రారంభమైంది. మండలంలో బయ్యనగూడెం గ్రామంలో పశువుల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి అయ్యి కొన్ని నెలలు గడిచాయి. సుమారు రూ.26 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, వ్యవసాయ మార్కెట్ నిధులతో

నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనాన్ని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు సోమవారం ప్రారంభించారు. ఈ పశువుల ఆసుపత్రితో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ నోరులేని మూగజీవాల కోసం ప్రత్యేకంగా అంబులెన్సును ప్రవేశపెట్టి, శిథిలమైపోయిన పశువుల ఆసుపత్రి భవనాలను తొలగించి, నూతన ఆసుపత్రి భవనాలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం అని బయ్యనగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి తెలిపారు. గ్రామంలో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

పర్యటించినట్టు తెలిపారు. ఆయన ప్రజా సమస్యలను నేరుగా చూశారని, గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సిసి రహదారులు,డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకటో వార్డులో రూ. 2 లక్షల 50 వేల జిజిఎం నిధులతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాన్ని గ్రామంలో ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు,గేలం త్రివిక్రమ రాజు, దూలపల్లి కాంతారావు, విగ్నేష్, లింగిశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: నవంబరు 18వ తేదీన హైదరాబాద్ లో జరిగే మాదిగ విశ్వరూప మహా సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి లంకా జయబాబు

పిలుపునిచ్చారు. బందంచర్ల గ్రామంలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద విశ్వరూప మహా సభ పోస్టర్ ను సోమవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విశ్వరూప మహా సభకు ప్రతి గ్రామం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి జోసెఫ్ తంబీ, నందిపాము వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కైకరం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఉంగుటూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలలో ప్రతిభ సాధించారు. ఈ విషయాన్ని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుళ్ల ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14

విభాగం చెస్ పోటీలలో పందిరి రోజా, ఖోఖో పోటీలలో నెక్కల లాస్యశ్రీ , ఈదుపల్లి భరత్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పైడి పద్మావతి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి. నాగసుధ, ఇ. పాపాయమ్మలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

స్వమిత్వ సర్వేను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: ప్రతి ఒక్కరూ స్వమిత్వ సర్వేను వినియోగించుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎల్‌పి ఓ ఎండి రజావుల్లా తెలిపారు. బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న స్వమిత్వ సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమిత్వ సర్వేలో ప్రతి ఇంటి సరిహద్దులు కొలిచి యజమానికి శాశ్వత హక్కు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. నిర్దేశించిన సమయంలో స్వమిత్వ సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ కృష్ణ, రామకృష్ణ, వర్మ తదితరులు పాల్గొన్నారు.

కలిసి కదులుతాం - గెలిచి చూపుతాం

విశాలాంధ్ర - ఉంగుటూరు : రానున్న అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల పొత్తు దృష్ట్యా టిడిపి, జనసేన పార్టీల ఉంగుటూరు నియోజకవర్గ సమన్వయ సమావేశం సోమవారం ఏలూరు లో జరిగింది. ఈ భేటీలో ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి గన్ని వీరాంజనేయులు, జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు ఒక్కటై రానున్న ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని దృఢ విశ్వాసం వెలిబుచ్చారు.టిడిపి జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకోవడంతో ఉంగుటూరు నియోజవర్గంలో టిడిపి ఇన్‌చార్జి గన్ని వీరాంజనేయులు, జనసేన పార్టీ ఇన్‌చార్జి పత్స మట్ల ధర్మరాజులు ఒకటయ్యారు. వీరిద్దరూ సోమవారం టీడీపి, జనసేన సమన్వయ సమావేశంలో కలుసుకున్నారు. పొత్తులో టిక్కెట్టు ఎవరికిచ్చినా విజయానికి కృషి చేస్తామన్నారు.

నియంతృత్వ పాలనకు ప్రతిరూపం జగన్

విశాలాంధ్ర-ఉండి: నియంత పాలనకు నిలువెత్తు రూపం ముఖ్యమంత్రి జగన్ అని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసాడని విమర్శించారు. ఆదివారం ఉండి మండలం చినపుల్లేరు గ్రామంలో ఇంటింటికి టిడిపి - ఇంటింటికి రాంబాబు కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంతెన రామరాజు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి అభివృద్ధిని మరచి ప్రతిపక్ష నాయకుల పైన విద్వేషాన్ని చూపిస్తూ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ. వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అంకుర పరిశ్రమల ఎక్స్‌పోకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్ : ఏపి నిట్ విద్యా సంస్థలోని ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నవంబర్ 4న స్టార్టప్ 2.0 ఎక్స్ పో 2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి సోమవారం తెలిపారు. జిల్లాలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న యువతీ, యువకుల నుంచి వివిధ రకాల ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అంకుర పరిశ్రమలు, సృజనాత్మక ఆలోచనలు చేసే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా అసోసియేట్ డీన్ డాక్టర్ సుదర్శన దీప వ్యవహరించనున్నారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వచ్చే నెల 1వ తేదీలోపు తమ ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తులను పంపించాలని కోరారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

విశాలాంధ్ర- ముసునూరు: ప్రేమికుల జంట పోలీసులను ఆశ్రయించడంతో ఒక్కటయ్యారు. ఈ సంఘటన ముసునూరు మండల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రాత్రి 9గంటలకు నూజివీడు సిఐ ,ముసునూరు ఎస్‌ఐల ఆధ్వర్యంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ముసునూరు మండలంలోని కోర్లగుంట శివారు సింహాద్రిపురం గ్రామానికి చెందిన మారుమూడి బాలు (23) కృష్ణాజిల్లా బాపులంపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన అచ్చి మమత వయసు(20). వీరు ఇరువురు నూజివీడు కాలేజిలో చదువుతున్నప్పటి నుండి ప్రేమించుకున్నట్లు నూజివీడు సిఐ బాల సురేష్, ముసునూరు ఎస్‌ఐ యం.కుటుంబ రావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి ఇద్దరిని వయస్సులో మేజర్లు కావడంతో పోలీస్ స్టేషన్‌లో ప్రేమజంటను కలిపి ఒకే కుటుంబంగా మార్చడంతో ఇరువురు తల్లిదం డ్రులు ,బంధుమిత్రుల ఆనందోత్సాహాలతో ఒక్కటయ్యారు.

బోగలింగేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : బోగలింగేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంఘం లిమిటెడ్ ప్రథమ వార్షికోత్సవన్ని మండలంలో అంకాల గూడెం గ్రామంలో ఎఫ్. పి. ఓ. కార్యాలయం వద్ద సోమ వారం నిర్వహించారు. రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఉద్యాన శాఖ అధికారి దిరాజ్ లక్ష్మణ్ రైతులకు పంటలు సాగు చేసే విధానాన్ని, ప్రభుత్వం ద్వారా పంటలకు వచ్చే రాయితీలను, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. పి. ఓ. చైర్మన్ ఎస్. ఆర్. ఆర్. వి. బి. ఎ.నరసింహారాజు, వైస్ చైర్మన్ కాసాగాని. గోపాలకృష్ణ గోకలే, చల్లా.సుబ్బారావు, పాలి శ్రీను, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ డి. ఆర్. పి.సంకీర్తన, అసిస్టెంట్ కోఆర్డినేటర్. సురేష్, బోర్డు డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

48వ రోజుకు టీడీపీ రిలేదీక్షలు

విశాలాంధ్ర - పాలకొల్లు: మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ పాలకొల్లు పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 48వ రోజుకు చేరుకున్నాయి. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల మాజీ ఎమ్మెల్సీ అంగర లా సారధ్యంలో ఈ దీక్షలు కొనసాగు తున్నాయి. సోమవారం పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు దీక్షాశిబిరంలో కూర్చుని వైసీపీ వ్యతిరేక నినాదాలు చేశారు. జైలునుంచి చంద్రబాబు వచ్చేవరకు దీక్షలు కొనసాగుతాయని వీరు తెలిపారు.

ఆసుపత్రికి రూ.4.5 లక్షల సామాగ్రి అందజేత

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: ఆసుపత్రి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించినందుకు ఏ ఎస్ చౌదరి నవభారత్ ఫౌండేషన్ జంగారెడ్డి గూడెం వారికి అభినందనీయమని జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సుష్మ అన్నారు సోమవారం జీలుగుమిల్లి ఆసుపత్రి వద్ద సామాగ్రిని పంపిణీ చేశారు ప్రజల సౌకర్యార్థం వీల్ చైర్ ఆరో ఓ ప్లాంట్ మరియు సోఫాలు డొమెస్టిక్ ఫ్రిడ్జ్ తదితర సామాగ్రి సుమారు 4.5 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు ప్రజల తరఫున సిబ్బంది తరుపున నవభారత్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పిఆర్‌ఓ ఏవీ రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిన పంటలు పరిశీలన

విశాలాంధ్ర - వేలేరుపాడు : సరైన కాలంలో నీరందక ఎండిన పంటలను సీపీఎం జిల్లా నాయకులు మడివి దుర్గారావు అధ్వర్యంలో ఆ బృందం సోమవారం పరిశీలించింది. వర్షాలు లేక ప్రాజెక్ట్ కింద కాలువలు మరమ్మత్తులు చేపట్టగా పంటలు ఎండిపోయాయని వాపోయారు. చేతికొచ్చిన పంట చివరి దశలో పాడైపోవడం రైతులకు తీరని నష్టం అన్నారు. ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని రుణాలను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరా వరి పంటకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసం రాంబాబు,కారం వెంకట్రావు,పీసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా 70 లక్షల కనెక్షన్లు

విశాలాంధ్ర-ఏలూరు: భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వారు కట్టెలు, బొగ్గు, ఆవుపేడ మొదలైన సంప్రదాయ వంట ఇంధనాలను ఉపయోగించే గ్రామీణ, నిరాశ్రయు లైన కుటుంబాలకు ఎల్ పీ జీ వంటి స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో 'ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన' లో భాగంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలిసి లబ్ది దారులులకు ఉచితంగా 'ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన' క్రింద ప్రారంభించారు. దరఖాస్తు దారు ఆధార్‌లో పేర్కొన్న చిరునామాలోనే నివాసం ఉన్నట్లయితే గుర్తింపు రుజువు, చిరునామా రుజువుగా దరఖాస్తుదారు ఆధార్ కార్డ్ దరఖాస్తు చేసుకున్న రాష్ట్రం,ఇతర రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డ్. అనుబంధం (వలస దరఖాస్తుదారుల కోసం) ప్రకారం కుటుంబ కూర్పు, స్వీయ-డిక్లరేషన్ ధృవీకరించే పత్రం, డాక్యుమెంట్‌లో కనిపించే లబ్ధిదారు, వయోజన కుటుంబ సభ్యుల ఆధార్, బ్యాంక్ ఖాతా సంఖ్య ఐ ఎఫ్ ఎస్ సి,కుటుంబం స్థితికి మద్దతు ఇవ్వడానికి అనుబంధ కేవైసీ దరఖాస్తుదారులు డిస్ట్రిబ్యూటర్ వద్ద దరఖాస్తును సమర్పించడం ద్వారా లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అభ్యర్థనను సమర్పించడం ద్వారా తనకు నచ్చిన ఏదైనా పంపిణీదారునికి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరు బి.లావణ్య వేణి, ఆర్. ఎస్ ఎస్ సత్యనారాయణ రాజు , జిల్లా పౌర సరఫరాల అధికారి, పిసి. వెంకటేశ్వర్లు హెచ్.పి.సి.ఎల్, ఏరియా సేల్స్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహనతో ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.స్థానిక జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సోమవారం ఎలక్షన్స్, రీ సర్వే మ్యూటేషన్స్, స్వమిత్వ, జగనన్న కాలనీలు గృహ నిర్మాణాలు, స్థలసేకరణ, స్పందన గ్రీవెన్స్, జి ఈ ఆర్, నాడు నేడు వ్యయం, వాలంటీర్ల ఖాళీలు భర్తీ, పిఎం విశ్వామిత్ర రిజిస్ట్రేషన్, పిఎం ఆయుష్మాన్ భవ కార్డులు, రీ సర్వే, ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ తదితర అంశాలపై మండలాల వారీగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా డూప్లికేట్, షిఫ్టింగ్, జంక్, మరణించిన ఓటర్లు, కొత్త ఓటర్లు నమోదు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. స్పందన గ్రీవెన్స్ లో 90 రోజులలో ఇంటి స్థలం దరఖాస్తు, మ్యూటేషన్స్ పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చినవే వస్తున్నాయని, వాటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, నరసాపురం ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, తాడేపల్లిగూడెం ఆర్డీవో కె చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన

విశాలాంధ్ర-ఏలూరు : రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని టిడిపి, జనసేన సమన్వయ కమిటీ విమర్శించింది. సోమవారం స్థానిక బిని బైపాస్ లో గల గ్రాండ్ కృష్ణ కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అంబేద్కర్ రాజ్యంగం ప్రకారం పాలన సాగించకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం బద్ధంగా పాలన సాగించాల్సిన జగన్ తన సొంత అజెండాతో వ్యవస్థలతో మేనేజ్ చేస్తున్నారని విమర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా స్కిల్ డవలప్‌మెంట్ కేసులో కక్ష పూరితంగా చంద్రబాబు జైల్లో పెట్టారని విమర్శించారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తూ, రాక్షసపాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబరు 1వ తేదీ నుండి జగన్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయడానికి ఉమ్మడి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,తోట సీతామహా లక్ష్మి, మాజీ ఎంపి మాగంటి బాబు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, మాజీ మంత్రి జవహర్, మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీ, టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి చంటి జనసేన ఏలూరు ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, మేకా ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి పంచాయతీలో బకాయిలు వసూలు చేయాలి

విశాలాంధ్ర-మండవల్లి: మండలంలోనే మేజరు పంచాయతీగా ఉన్న మండ వల్లిలో పలు సమస్యలపై సోమవారం స్పందనలో తహసీల్దార్ కె.రాజ్ కుమార్‌కు ఐక్యవేదిక నేతలు అర్జీ ఇచ్చారు. మండవల్లి పంచాయతీని గ్రేడ్-3 నుండి గ్రేడ్-1 గా మార్పు చేయాలని, జనాభా ప్రాతిపాదికన రెండవ సచివాలయం ఏర్పాటు చేయాలని, పర్మినెంటు కార్యదర్శిని నియమించాలని, పన్ను బకాయిలను వసూలు చేయాలని, నిధులు సమకూర్చి గ్రామ అభివృద్ధి చేయాలని అర్జీలో పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన ఇళ్లు, షాపులు, సెల్‌టర్లపై పన్ను వసూలు చేయాలని అర్జీలో వివరించారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో 3,708 ఓపీ నమోదు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద సోమవారం 8 గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో శనివారం సాయంత్రం 6 గంటల వరకు 3 వేల 708 ఓపి నమోదైయిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట తెలిపారు. వీరిలో మహిళలు 1,971 మంది కాగా పురుషులు 1,737 మంది వున్నారు.ఆరోగ్య పరీక్షల అనంతరం 48 మందికి మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేయడమైందన్నారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 3 వేల 708 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు. కంటి వెలుగు శిబిరంలో 618 ఓపి నమోదు జరిగిందన్నారు.

ప్రపంచ శాంతికై ప్రార్థించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రపంచ శాంతి కోరుతూ ఒక్క స్వచ్ఛంద సంస్థలే కాక దేవున్ని ప్రార్థించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, ప్రముఖ వైద్యులు చిర్రాపూరి గంగారావు (దత్తుడు డాక్టర్), శాంతివర్ధన మినిస్ట్రీస్ అధినేత రాయవరపు వీరబాబు అన్నారు. క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సిజిఎం) వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం తిరుపతి గ్రామం నుంచి దివిలి, పిఠాపురం మండలం విరవ, లక్ష్మీనర్సాపురం, యు కొత్తపల్లి మండలం ఉప్పాడ బీచ్ రోడ్డు మీదుగా కాకినాడ లైట్ హౌస్ అక్కడ నుంచి సర్పవరం జంక్షన్, గైగోలుపాడు, పనసపాడు. కొప్పవరం, సామర్లకోట మండలం అచ్చంపేట, గొంచాల, నవర చంద్రంపాలెం, పిఠాపురం మండలం ఎఫ్‌కె పాలెం, విరవాడ, దీవిలి, తిరుపతి వరకు ఆయా గ్రామాల్లో ప్రపంచ శాంతి కోరుతూ నిర్వహించే సైకిల్ సువార్త యాత్రను సోమవారం వారు ప్రారంభించారు. వక్తలు సత్యానందం, డాక్టర్ దత్తుడు, వీరబాబు, శామ్యూల్ సుదీప్‌లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న అశాంతి పరిస్థితులను వివరించారు. రెవరెండ్ సత్యానందం రిబ్బన్ కట్ చేయగా డాక్టర్ దత్తుడు, వీరబాబులు జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పోలవరపు పైడిరాజు, బొండల త్రిమూర్తులు అమదాల వీరబాబు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

వివేకానంద ఆకాంక్ష ఆచరణలో చూపాలి

విశాలాంధ్ర - అనపర్తి : యువత మంచి పౌరులు, ప్రతిభావంతులైన మానవ వనరులుగా రూపాంతరం చెందాలన్న వివేకానంద ఆకాంక్షను యువతరం ఆచరణలో చూపాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారా యణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిబిఆర్ విద్యాసంస్థల సమావేశ మందిరంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యక్తిత వికాస సదస్సు-2023 కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా హాజరై తొలిత స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాలు సమర్పించి జ్యోతిని వెలిగించి సదస్సు ప్రారంభించారు. అనంతరం రామకృష్ణ మఠం వివేకానంద ఇనిస్ట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్ డైరెక్టర్ స్వామి శాంతి కంఠాటనందజీ మహారాజు(హైదరాబాద్) మాట్లాడుతూ యువతరంలో ఉన్న శక్తి సామర్థ్యాలను దేశ ప్రగతికి వినియోగించే విధంగా కార్యోన్ముఖులను చేయాలన్నారు. రామకృష్ణ మఠం ప్రతినిధి స్వామి సేవ్యానంద్ జి మహారాజ్ (రాజమహేంద్రవరం) మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో నింపాలని, అవి వివేకానందుని బోధనలో పుష్కలంగా లభిస్తాయని అన్నారు.కాగా మొదటి రోజు సదస్సుకు జిబిఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు 300 మంది హాజరయ్యారని సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (బులితమ్మ) తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారాకుమారి, వైసిపి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, జిబిఆర్ పలక మండలి సభ్యులు గొలుగూరి రామారెడ్డి, సమితి ఉపాధ్యక్షులు తేతలి సుందర రామారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు నన్నయ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - రాజానగరం : వెస్ట్ జోన్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు తమ వర్సిటీ నుండి ఐదుగురు విద్యార్థినిలు ఎంపికయ్యారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు ఎంపికైన విద్యార్థులను వర్సిటీ వీసీ సోమవారం అభినందించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగిన ప్రీ రిపబ్లిక్ డే పెరెడ్ ఉమెన్ క్యాంపులో ప్రతిభ కనపరచిన డి.నిస్సి ప్రియాంక ఆదిత్య డిగ్రీ కాలేజ్ కాకినాడ, టి.అపరంజిత ఐడిఎల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాకినాడ, కె.తరుణి ఆదిత్య డిగ్రీ కాలేజ్ తుని, ఇ.గీతికా దేవి ఎస్.కెవిస్టి.మహిళ కళాశాల తణుకు,ఆర్.నాగేశ్వరి ఆదిత్య డిగ్రీ కాలేజ్ రాజమండ్రి కి చెందిన ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసార న్నారు.పది రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జనవరి 1 నుంచి 31 తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు మరియు ఆయా కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎన్.ఎస్.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో ఆరు రోజుల వర్కుషాపు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాలలో పిసిబి డిజైన్ పై ఆరు రోజుల వర్కుషాపు ప్రారంభమైంది. ఈ వర్కుషాపునకు గుంటూరు చతుర్వేది ఐటి సొల్యూషన్స్ చెందిన సిహెచ్ సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వర్క్ షాప్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు ఆధారంగా ఎలక్ట్రానిక్స్ రంగం నందు ఎన్నో కొత్త ఆవిష్కరణలు జరుగుచున్నవని, వీటి మూలంగా మానవాళికి ఎంతో ఉపయోగాలు కలవని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నూతన సాంకేతికతలను అలవర్చుకుని అభివృద్ధి చెందవలెనని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్‌వివి కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ అన్ని రంగములందు విరివిగా వాడుతున్నారని తెలుపుతూ వాటిలోని రకాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి బిటెక్ ద్వితీయ సంవత్సరంకు చెందిన విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నిజం గెలవాలి

విశాలాంధ్ర - కాకినాడ : నిజం గెలవాలని మచ్చలేని మహానాయకుడిగా చంద్రబాబునాయుడు త్వరలో బయటకు వస్తారని ఆరోగ్య విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కళ్ళకు గంతలు కట్టుకుని నిజం గెలవాలి అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెదపూడిమండల అధ్యక్షులు పంపను బుజ్జి, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ బాబు సూర్యుడి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీతో కలిపి గ్రామాల్లో ముందుకు తీసుకు వెళతామని తెలియజేశారు.

లక్ష్యసాధనకు నైపుణ్యాలు దోహదం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాలు ఎంతో దోహదపడతాయని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి ధనరాజు అన్నారు. మండలంలోని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసిలో విద్యార్థులు కోసం నాంది ఫౌండేషన్, మహీంద్రాతో కలసి గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ నిర్వహిసున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యుదయానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఆరు రోజులు పాటు జరిగే నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గైట్ కళాశాల నైపుణ్యాభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ పిఆర్.కె రాజు, గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాతుచంద్రన్, నాంది ఫౌండేషన్‌కు చెందిన రిసోర్స్ పర్సన్లు ఎస్.గణేష్ కుమార్, ఎస్.తపస్వి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ భానుగుడి పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో పోలీసు సిబ్బందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలకు సంబంధించి మెడికల్ క్యాంపును సోమవారం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబసభ్యులు, మహిళా పోలీసులు మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ల బృందం పర్యవేక్షణలో బిపి, డయాబెటిక్, కార్డియాలజీ, గైనెకాలజీ సంబంధిత వైద్యులచే పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సలహాలను, మెడికేషన్‌ను పొందడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మెడికవర్ యాజమాన్యానికి, మెడికవర్ కాకినాడ యూనిట్ హెడ్ కె.సిద్దారెడ్డి సారథ్యంలోని వైద్యుల బృందానికి కృతజ్ఞతలు తెలియచేసి ప్రతి విభాగంలో పోలీసు సిబ్బందికి జరుగుతున్న వైద్య పరీక్షలను వ్యక్తిగతంగా పరిశీలించి సిబ్బంది ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెడికవర్ హాస్పి టల్స్ కాకినాడ ప్రపంచ ప్రపంచ స్ట్రోక్ డే దినోత్సవ సందర్భంగా ప్రత్యేక బ్రెయిన్ స్ట్రోక్ విభాగ పోస్టర్‌ను కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో మెడికవర్ వైద్యులు డాక్టర్ వసంతకుమార్, ఎండి జనరల్ మెడిసిన్, డాక్టర్ లక్ష్మీ ప్రవీణ, ఎంఎస్ (ఓబిజి), డాక్టర్ నిహారికలు వైద్య సేవలు అందించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీలు పరిపాలన పి శ్రీనివాస్, ఆర్మ్ రిజర్వ్ బి సత్యనారాయణ, డిఎస్పిలు పి మురళీ కృష్ణారెడ్డి, జయరాం ప్రసాద్, ఆర్మ్ రిజర్వ్ వెంకట అప్పారావు, ఆర్‌ఐలు, లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్‌లు, ట్రాఫిక్ విభాగ ఇన్స్పెక్టర్‌లు జిల్లా పోలీస్ కార్యాలయం వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది వున్నారు.

ఆర్టీసీ ఉద్యోగస్తులకు అండగా తెలుగుదేశం

విశాలాంధ్ర - గోకవరం: కావలిలో ఆర్టీసీ డ్రైవర్ బత్తుల రాంసింగ్ పై దాడి చేసిన 14 మంది దుండగులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశాడు .కీలక నిందితుడు పై పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ ఉందని, దొంగ బంగారం కేసుల్లోను ,2000 నోట్లు మార్పిడి విషయంలోనూ, నకిలీ నోట్లు మార్పిడిలోను రకరకాలుగా మొత్తం 20 కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని, ఇతను ప్రత్యేకించి ఒక దొంగల ముఠాను నడిపే వ్యక్తిగా చరిత్ర ఉందని, ఆర్థికంగా ధనవంతుడని , దందాలు చేసి సంపాదించిన సొమ్ముతో బోగాలు అనుభవిస్తూ ...రౌడీలను తన దగ్గర పెట్టుకొనిపోషిస్తున్నాడని తెలిపారు. అతన్ని ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం రాంసింగ్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పివి రావు, పండు అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ : స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పివి రావు మాల మహానాడు జాతీయఅధ్యక్షులు పండు అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు వేళంగి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి పివి రావు అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పండు అశోక్ కుమార్‌ను శాలువాతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ పిఠాపురం పట్టణంలో జన్మదిన కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తెరపైకి తీసుకొచ్చేందుకు అనేక కుట్రలు జరుపుతుందని ఎస్సీ వర్గీకరణ ఎదుర్కొనేందుకు మాలలు అందరూ సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారేళ్ళ సోమరాజు, కొంగు నూకరాజు, ఇజ్జిన చలపతి, గొడుగు సత్యనారాయణ,దుర్గాడ విజయలక్ష్మి, మైనబత్తుల అప్పలరాజు, సీకోలు రాజశేఖర్, రాంజీ, సురేష్, పవన్, సత్తిరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురం లోని పెద్ద గూడెంలో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు.సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామం, పెద్దగూడెం ఏరియాలో ఎంపీపీ స్కూల్ ప్రక్కన ఉన్న గానుగ చెట్టుకి, కమ్యూనిటీ హాలులో నివసిస్తున్న గిరి రామ్(40) కేబుల్ వైరుతో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతుని బంధువులు ఎవరు అందుబాటులో లేకపోవటం వలన గోపాలపురం వీఆర్వో. ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసు స్టేషన్‌లో అనుమానాస్పద కేసుగా నమోదు చేసి, ఎస్.ఐ. కె . సతీష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాబుతో నేను

విశాలాంధ్ర-దేవరపల్లి : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా దేవరపల్లిలో సోమవారం రాత్రి గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడును జైలులో పెట్టారని అన్నారు. 52 రోజులు పూర్తయినా కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గన్నమని హరికృష్ణ, ఉప్పులూరి రాంబాబు, కొండపల్లి దొరయ్య, కాట్రు భీమరాజు, నందిగం శ్రీధర్, పెన్నమనేని నవీన్, నడింపల్లి విజయ్ కుమార్ రాజు, ముల్లపూడి సత్యనారాయణ. రాజేశ్వరి జేష్ట శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

వడ్లూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసన గా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబుతో నేను కార్యక్రమం ఉండ్రాజవరం మండలం వడ్లూరు లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుందుల ఇంటింటికి తిరిగి ప్రజలకు చంద్రబాబు జైలు నుండి విడుదల కావలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేటుకూరి సూరప రాజు, రెడ్డి చెరువు మురళి, పచ్చిపాలి పోసి కృష్ణ, దొంగా వేంకటేశ్వర రావు, కడలి సీతాలు, పిల్లి ఏడుకొండలు, గులగాని పండు, దాసరి శ్రీను, నందమూరి వెనోద్ కుమార్, నందమూరి నాగేశ్వర రావు , యాట్రా సత్తి పండు, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి వెంకట రమణ, గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసమర్థత ప్రభుత్వం వల్లే పంటలకు నష్టం

విశాలాంధ్ర - జగ్గంపేట : అసమర్థత ప్రభుత్వం, అసమర్థత ఎమ్మెల్యే వల్లే జగ్గంపేట నియోజకవర్గంలో పంటలు ఎండిపోయాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విమర్శించారు. తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీరు పుష్కలంగా వస్తున్న తాళ్లూరు వద్ద పంపులు పనిచేయకపోవడంతో ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయాయి. జగ్గంపేట మండలంలోని మన్యంవారిపాలెం, రాజపూడి, జె. కొత్తూరు గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి నెహ్రూ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పుష్కర నీరు ఇస్తారని పంటలను సాగు చేశారని, మూడు నెలలు గడిచినా నీరు ఇవ్వలేదని, దీంతో పుష్కర, చెరువు ఆయకట్టు భూములు ఎండిపోయాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థ వల్లే ఇక్కడ రైతులు నష్టపోయారని, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, తదితర శ్రేణులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఆలమూరు : పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని తహసీల్దార్ ఐపి.శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, గ్రామ కార్యదర్శి పాలింగి రాజు అన్నారు. ఆలమూరు మండలంలోని సోమవారం మూలస్థాన అగ్రహారం-2 గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ లంక వరప్రసాద్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చొప్పెళ్ళ పీహెచ్‌సీ వైద్యాధికారులు ఆర్ మల్లిఖార్జున్, డి సువర్చలాదేవి పాల్గొని 387 మందికి రక్త పరీక్షలతో వైద్య సేవలు అందించి 107 రకాల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.